వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే శ్రీవారిని దర్శించుకోవాలి

- భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : సామాన్య భక్తుల సౌలభ్యం కోసం వీఐపీలు ఏడాదికి ఒకసారి మాత్రమే తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. సోమవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయనకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజే శారు.అనంతరం ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 29 జులై 2025 | 8 పేజీలు

మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి పిలుపునిచారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద మహాసభల గోడపత్రికలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అనేక రకాల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందుతుందన్నారు. ఎన్నో ఏళ్లగా పెండింగ్లో ఉన్నటువంటి నీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కార్పొరేటర్లకు లాభాలు తెచ్చిపెట్టే పద్ధతులలో కాంట్రాక్టర్లకు అనుకూలమైన విధానాలను తీసుకువచ్చి కొత్త కొత్త ప్రాజెక్టులు ఇస్తున్నామని ప్రజల్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ విధానాలను రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తునానరన్నారు. విద్యుత్ చార్జీల భారం రోజురోజుకు పెరిగిపోతోందన్నారు. ఈ దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జరుగుతున్న తిరుపతి రెండవ జిల్లా మహాస భలను జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి మురళి, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాధకృష్ణ చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య, మండల కార్యదర్శిలు వైయస్ మనీ, గోపి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కత్తి రవి, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షురాలు చారులత, ఏఐటీయూసీ నియోజకవర్గం అధ్యక్షులు కార్తీక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జాన్, హరి, శారదమ్మ, సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ నాయకులు గిరి బాబు రాజ్, స్ట్రీట్ వండర్స్ యూనియన్ నాయకులు మురళి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రహించిన క్వారీ బాధితులు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం గడ్డురు పరిసర ప్రాంతాలలోని ప్రజలు రైతులు క్వారీ బాధితులు సోమవారం క్వారీ వద్దకు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పౌర హక్కుల శాఖ మరియు అవినీతి నిరోధక సంఘు సభ్యులు క్వారీ వద్దకుచేరుకొని క్వారీ పనులను నిలుపుదల చేశారు. బాధితులు క్వారీ వద్ద కూర్చొని తమ నిరసనను వ్యక్తపరిచారు. నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా వారితో మాట్లాడుతూ తమ పరిస్థితి దయనింగా మారిందని ఎనిమిది నెలల నుండి కంటికి కునుకు పట్టడం లేదని ఈ క్వారీ శబ్దాల వల్ల తమ గ్రామంలోని ప్రజలు భయపడుతున్నారని, చిన్నపిల్లలు రాత్రి వేళల్లో బాంబు శబ్దాలకు నిద్ర మేలుకొని గోల చేస్తున్నారని, ఈ క్వారీకి పేల్చడానికి ఉపయోగించే డిడోనేటార్ల వలన తమ ఇళ్లల్లో గోడలు బీటలు పడుతున్నాయని, వచ్చే పొగ వల్ల పర్యావరణం పాడవుతున్నదని,వయస్సు పైబడిగిన వారు, అనారోగ్యంగా ఉన్నవారు ఈ శబ్దాలకు భయపడుతున్నారని చుట్టుపక్కల పొలాలలో సేద్యం చేసుకోవాలంటే కూడా అసౌకర్యంగా ఉన్నదని, ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలలో గొర్రెలు మేపుకోవాలంటే కూడా ఏ టైంలో ఏ బాంబు పేలుతాదో అని భయంగా ఉందని, ఎనిమిది నెలల నుండి అన్ని కార్యాలయాలచుట్టూ తిరుగుతున్న తమకు న్యాయం చేయడం లేదని, వారు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ క్వారీ కి సంబంధించినటువంటి అనుమతులను ఫోర్జరీ చేసి పర్మిషన్లు తెచ్చుకున్నట్లు తెలియజేశారు. ఇంతమంది ప్రజలు ఈ సమస్య వల్ల బాధపడుతుంటే ఎవరు కూడా వీరికి న్యాయం చేయడం లేదని ప్రజల కొరకు పని చేయాల్సిన యంత్రాంగం ముడుపులకు అలవాటు పడి వారు చెప్పినట్లే చేస్తున్నదని, అధికారంలో ఉన్నటువంటి నాయకుల అండదండలతో క్వారీ యజమాన్యం ఈ దురాగతానికి పాల్పడుతున్నదని, దుయ్యబట్టారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ చేరుకొని మానవ హక్కుల సంఘం అధ్యక్షులు జీవీ మునిరత్నం మాట్లాడుతూ మండల ఎమ్మార్వో గారు క్షేత్రస్థాయిలో పర్యటించి, నిజాలను గ్రహించి క్వారీ పనులను నిలుపుదల చేయాలని, ఆ హక్కు తమకున్నదని, ఎమ్మార్వో ప్రసన్నకుమార్ గారికి మౌఖికంగానూ,రాతపూర్వకంగానూ విన్నాపాన్ని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మార్వో ప్రసన్నకుమార్ వారికి న్యాయం జరిగేలా వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కోరి బాధితులు పౌరహక్కుల శాఖ సంఘు సభ్యులు వెనుతిరగడం జరిగినది.

రేపే జీఎస్ఎల్వి ఎఫ్- 16 రాకెట్ నింగిలోకి

- 30న 'నిసార్' ఉపగ్రహం ప్రయోగం
- మంగళవారం మధ్యాహ్నం 2.10నిమిషాలకు కౌండన్ ప్రారంభం
- బుధవారం సాయంత్రం 5-40 నిమిషాలకు ప్రయోగం

వార్త 2లో

వార్త 2వ పేజీలో

మా ఊరి పాఠశాలను.. విలీనం చేయొద్దు

- తుంబూరు గ్రామస్తులు
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తుంబూరు హరిజనవాడ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే శ్రీవారిని దర్శించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) ఆలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో బయట ఎంత మంచి ఏర్పాట్లు చేసినప్పటికీ భక్తుల రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే పరిమిత సంఖ్యలో కుటుంబ సభ్యులను తీసుకువస్తే దేవస్థానం నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. ప్రజా ప్రతి నిధులందరూ భాద్యతతో హుందాగా ఈ సూచనను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎఫ్- 16 రాకెట్ నింగిలోకి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఈనెల 30వ తేదీ జీఎస్ఎల్వి ఎఫ్-16 రాకెట్ ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు నింగిలోకి పంపనున్నారు. భూ పరిభ్రమణం లో వస్తున్న మార్పులు భూగోళంలో ఏమి జరుగుతుందో ప్రతి రోజుకు ఒకసారి స్కానర్తో సమగ్ర సమా చారాన్ని అర చేతిలో పెట్టేందుకు రూపకల్పన చేసిన ఓ అద్భుత రాకెట్ ప్రయోగానికి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సన్నద్ధమవు తోంది. ఇస్రో, నాసా.. రెండూ కలిసి రూపకల్పన చేసిన నిస్సార్ ఉపగ్రహ ప్రయోగానికి ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఈ నెల 30న సాయంత్రం 5.40 నిమి షాలకు తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని శ్రీహరికోట రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్వీ ఎఫ్16 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపేందుకు ఇస్రో రంగం సిద్ధం చేసింది. ఈ ప్రయోగానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు సోమవారం ఎం ఆర్ ఆర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాకెట్ కౌంట్ డౌన్ సమయాన్ని, రాకెట్ ప్రయోగ సమనా సమయాన్ని అధికార పూర్వకంగా తెలియపరిచారు. కౌంట్ డౌన్ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 2 గంటల 10 నిమిషాలకు ప్రారంభమై 27 గంటల 30 నిమిషాలు కౌంట్ డౌన్ నిర్విరాగంగా కొనసాగిన అనంతరం బుధవారం సాయంత్రం 5 గంటల 40 నిమిషాలకు ప్రయోగాన్ని ప్రయోగించనున్నారు. 19 నిమిషాలలో ప్రయోగం పూర్తయ్యే విధంగా రూపొందించారు. వాస్తవానికి నిసార్ ఉపగ్రహ ప్రయోగం జూన్ నెలలోనే జరగాల్సి ఉండగా.. పీఎస్ఎల్వీ-సీ61 విఫ లమైన నేపథ్యంలో ఈ ప్రయోగం వాయిదా పడింది. నిసార్ డ్యూయెల్ రాడార్ సిస్టమ్ను కలిగి ఉంది. ఎస్ బ్యాండ్ సిథటిక్ ఎపర్చర్ రాడారు ఇస్రో, ఎల్ బ్యాండ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్ను నాసా రూపొం దించాయి. ఇది మేఘాలను దాటిన తర్వాత కూడా సెం టీమీటర్ స్థాయిలో భూమిపై కదలికలను పసిగట్టగలదు. నిసాన్ ఉపగ్రహం ప్రతి 12 రోజులకు మొత్తం భూమిని స్కాన్ చేస్తుంది. ప్రతి కదలిక లేదా మార్పును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. బెంగ ళూరులోని యూఆర్ రావు స్పేస్ సెంటర్ (యూ ఆర్ఎస్సీ)లో ఈ శాటిలైటు రూపొం దించారు. ఈ ఉపగ్రహం ద్వారా భూమికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని సేకరించే ప్రయత్నాలు జరుగు తున్నాయి. భూ సమాచారాన్ని సేకరించే పనిలో నిమగ్నంపెరుగుదల సహా భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, కొండచరియలు విరిగి పడడం వంటి ప్రకృతి విపత్తుల ముందస్తు సమాచా రాన్ని అందిస్తుంది. ముఖ్యంగా భూకం పాలు, అగ్ని పర్వత విస్ఫోటనాలు, కొండ చరియలు విరిగిపడటం, వరదలు, భూమి కుంగి పోవడం వంటి ప్రకృతి వైప రీత్యాలను పర్యవేక్షించడంలో అర్థం చేసుకోవ డంలో శాస్త్రవేత్తలకు సహాయం చేయడమే ఈ మిషన్ లక్ష్యం. ఈ ఉపగ్రహం బరువు దాదాపు 2,800 కిలోలు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డ్యూయెల్ఫ్రీక్వెన్సీ రాడార్తో భూమిని పరిశీలించే ఉపగ్రహం. సముద్రంపై మంచు కదలికల పరిశీలన అటు అంటార్కిటిక్ పోలార్ స్టేషన్ల చుట్టూ ఉన్న సముద్రాల మీద ఉండే లక్షణాలు పరిస్థితులను పర్యవేక్షిస్తుంది. మరోవైపు పర్యావరణ వ్యవస్థలు, వృక్ష సంపద, జీవవైవిధ్యం, భూగర్భ జలాలు, సముద్ర మట్టం ఇస్రో ప్రయోగ వాహనం నిస్సార్ ఉపగ్రహాన్ని 98.40 వంపుతో 743 కిలోమీటర్ల సూర్య-సమకాలిక కక్ష్య (ఎస్ఎస్ఓ)లోకి ప్రవేశపెడుతుంది. ఎస్ఎస్ఓ అనేది ఒక ధ్రువ కక్ష్య. ఇక్కడ ఒక ఉపగ్రహం ప్రతిరోజూ అదే స్థానిక సౌర సమయంలో భూమిపై ఏదైనా ఇచ్చిన బిందువుపై వెళ్తుంది. నిరంతర ప్రకాశం కోసం సూర్యు డికి సంబంధించి స్థిరమైన కోణాన్ని నిర్వహిస్తుంది. ఇమేజింగ్ లేదా ఇతర సమయసున్నితమైన పనులకు ఇది అవసరం. నిసార్ మిషన్.. నాసా, ఇస్రో మధ్య సమాన భాగస్వామ్యం కలిగిఉన్నది. ఇది నాసా, ఇస్రో మధ్య మొదటి హార్డ్వేర్ సహకారాన్ని సూచిస్తుంది. అంతరిక్ష సంస్థ రాడార్ వ్యవస్థలు, కమ్యూనికేషన్ టె క్నాలజీ, శాస్త్రీయ పరికరాలను అందిస్తోంది. ఇస్రో అంతరిక్ష నౌక, ప్రయోగ వాహనం, కార్యాచరణ మద్దతును అందిస్తోంది. షార్ నుండి ఇది102వ ప్రయోగం. జి ఎస్ ఎల్ వి మార్క్ 2 సీరిస్ లో 18 వ ప్రయోగం. ఈ ప్రయోగానికి సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. సముద్ర మార్గం గుండా చోర బాటుదారులు చొరబడకుండా ఉండేందుకు సిఐఎస్ఎఫ్ జవాన్లుచే గట్టి బందోబస్తును నిర్వహించారు.

సీజనల్ వ్యాధులను కట్టడి చేయడానికి చర్యలు చేపట్టండి

ప్రతి శుక్రవారం డ్రైడేని కచ్చితంగా పాటించాలి : కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో మలేరియా డెంగు వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని కట్టడికి వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాలో కీటక జనిత వ్యాధుల నిర్మూలనపై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈవో, ఆరోగ్యశాఖ, సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు అధికారికంగా కొన్ని డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగిందని, ఈ సంఖ్య మరింత పెరిగే ఆకాశం ఉందని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వ్యాధి కట్టడికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే అమలు చేయాలని, ఇందులో భాగంగా మురుగు నీరు తొలగించడం, తాగు నీటి ట్యాంకు లను శుభ్రపరచడం, క్రిమిసం హారక మందులు పిచికారీ చేయడం తో పాటు, జనావాసాలు అధికంగా ఉన్న ప్రదేశాలు, వ్యాధులు ప్రబలే ప్రదేశాలలో వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రిలో చేరే వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించి వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలన్నారు. గ్రామాలలో ఏ ఎన్ ఎం లు, ఆశాలు, ఎస్ హెచ్ జీ కు, పంచాయతీ సెక్రెటరీ లతో ఒక కమిటీ ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన చర్యలు చేపట్టాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సంక్షేమ హాస్టల్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యాధుల నిర్మూలన కు చేపట్టిన చర్యలను నివేదిక రూపం లో సమర్పించాలన్నారు. మేజర్ పంచాయతీ లలో, కనెక్టింగ్ రోడ్ ల వద్ద చెత్త నిల్వలను గమనించి, ప్రజాప్రతినిధుల సహాయం తో చెత్తను తొలగించాలని ఎం పి డి ఓ లను ఆదేశించారు. త్రాగునీటి ట్యాంక్ లను క్లోరినేషన్ చేసి శుద్ధి చేయాలని, డ్రైనేజ్ ల వద్ద పూడికలు తీయాలను, మురుగునీటి నిల్వలను తొలగించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన జరగకుండా చూడాలని ఆదేశించారు. వ్యాధులు అధికంగా ప్రబలే ప్రాంతాలను గుర్తించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గత రెండు నెలల్లో నమోదైన డెంగ్యూ కేసు ల వివరాలను సమర్పించాలని డి సి హెచ్ ఎస్ ను ఆదేశించారు. చివరగా ఈనెల జాతీయ డెంగ్యూ నివారణ మాసం సందర్భంగా కలెక్టర్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి, జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, పంచాయతీ రాజ్ శాఖ అధికారి, శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా పరిషత్ శాఖ అధికారి, నీటిపారుదల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంపీడీవోలు, వి కోట ఎం.ఆర్.ఓ లు మరియు వివిధ సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విలీనం చేయెుద్దు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి జిల్లా నారాయణవనం మండలం తుంబూరు హరిజనవాడ పాఠశాలను మరొక పాఠశాలలో విలీనం చేయడాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఏఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 117ను తీసుకువచ్చి మూడు కిలోమీటర్ల లోపల ఉన్న పాఠశాలలను విలీనా ప్రక్రియను ప్రారంభించిందని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. వందలాది మంది విద్యార్థులకు విద్యను అందించిన పాఠశాలలను విలీనం పేరుతో పాఠశాలలను మూసివేయడం చాలా దారుణమని అన్నారు. తంబూరు హరిజనవాడ పాఠశాలలో 56 మంది విద్యార్థులు చదువుతుండగా తక్కువగా పదిమంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో విలీనం చేయడం భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ నాయకులు హరికృష్ణ వినయ్ విష్ణు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా శ్రీ ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ముగింపు సందర్భంగా సోమవారం ఘనంగా శాత్తుమొర జరిగింది. ఇందులోభాగంగా ఉదయం శ్రీ గోవిందరాజ స్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయం త్రం 4 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహించారు. అనంతరం అలిపిరి నుండి గీతామందిరం, రామనగర్ క్వార్టర్స్, వైఖానసాచార్యుల వారి ఆలయం, ఆర్ఎస్ మాడ వీధి, చిన్నజీయర్ మఠం మీదుగా ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకోనున్నది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి తదితరులు పాల్గొన్నారు.

వినతుల పరిష్కారంలో..

నిర్లక్ష్యం తగదు

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరే ట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను 289 కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుపమ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధ ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపైవిశ్వాసం కలుగుతు ందన్నారు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ, డిప్యూటీ కలెక్టర్ అనుపమకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్లాస్టిక్ లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ ఎంపీడీవో దయాసాగర్

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్లాస్టిక్ లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఈవోపీఆర్డీ దయాసాగర్ తెలిపారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రీసైక్లింగ్ ప్లాస్టిక్ వస్తువుల సేకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఇంటింటికీ రేషన్ పంపిణీకి ఉపయోగించిన ఎండీయూ వాహనాలను స్వచ్ఛరథాలుగా ఉపయోగించనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఎండీయూ వాహనాలుగా పిలిచే వాటిని ఇకపై స్వచ్ఛరథాలుగా పిలవడం జరుగుతుందన్నారు. ఆ స్వచ్ఛరథాలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రీసైక్లింగ్ జరిగే ప్లాస్టిక్ వస్తువులు ఎంత బరువు వున్నాయో తూకం వేసి సేకరించడం, ఆ ప్లాస్టిక్‌కు విలువ కట్టి అందుకు తగినట్టుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రీసైక్లింగ్ జరిగే ప్లాస్టిక్ బాటిళ్లు, డబ్బాలు, ఇతరత్రా ఎలక్ట్రానిక్ వస్తువులను గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ పడేయకుండా స్వచ్ఛరథాలు వచ్చినపుడు వారికి అప్పగించి నిత్యావసర వస్తువులను తీసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనుందని, అందులో పైలెట్ ప్రాజెక్టు కింద తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి పంచాయతీని ఇప్పటికే ఎంపిక చేయడం జరిగిందని ఆ పంచాయతీతో పాటు మరొక పంచాయతీని కూడా ఎంపిక చేసుకుని ఆయా పంచాయతీల్లోని ఎండీయూ వాహనాలను స్వచ్ఛ రథాలుగా మార్చి రీసైక్లింగ్ ప్లాస్టిక్ వస్తువుల సేకరణ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

చియ్యవరంలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చియ్యవరంలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గాలి మురళి నాయుడు, రాఘవులు , వేమాలయ్య, రామయ్య, వెంకటేశులు, మాధవయ్య, వెంకట్రామానాయుడు, మునిరాజా. లెక్కల మురళినాయుడు, , చింతబట్ల భాస్కర్ నాయుడు, మోహన్ నాయుడు, తాతయ్య, బయ్యా రెడ్డి, రాజేంద్ర, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, సుశేఖర్ నాయుడు, శంకరనాయుడు, వెంకటసుబ్బయ్య, రాంచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో శ్రీ ఆండాళ్ తిరువడిప్పురం శాత్తుమొర

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో సోమవారం శ్రీ ఆండాళ్ తిరువడిప్పురం శాత్తుమొర జరిగింది.సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు పురుశైవారితోటకు వేంచేపు చేశారు. అక్కడ నివేదనల అనంతరం స్వామి, అమ్మవార్లు బయల్దేరి పొగడ చెట్టు వద్దకు రాగానే హారతి ఇచ్చారు. శేషహారతి, పుష్ప మాల, శ్రీ శఠారి పొగడ చెట్టునకు సమర్పించారు. శ్రీ శఠారికి అభిషేకం అనంతరం తిరిగి తిరుచ్చిపై ఉంచారు. అక్కడినుంచి స్వామి, అమ్మవార్లు తిరిగి ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పేష్కార్ రామ కృష్ణ, పారు పత్తేదార్ హిమంత గిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీలకు నాణ్యతగా పరిష్కారం

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 260 అర్జీలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు జిల్లా మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్ మండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -125, పంచాయతీ రాజ్ -27, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -13, సివిల్ సప్లైస్ -6, పోలీస్ శాఖ -8, సర్వే ల్యాండ్ రికార్డ్స్ -12,విద్యుత్ శాఖ -4, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ -27, ఏపీఎస్డబ్ల్యు ఆర్ఇఐఎస్ -14, హయ్యర్ ఎడ్యుకేషన్ -1, ఫ్యామిలీ వెల్ఫేర్ -3, ఏపీఎస్ఆర్టీసీ -2, రూరల్ డెవలప్మెంట్ -3, జీఎస్డబ్ల్యుఎస్ -1, సెకండరీ హెల్త్ -1, ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్మెంట్ -1, పబ్లిక్ హెల్త్ -1, ఫారెస్ట్ -1, రూరల్ పావర్టీ -5, వాటర్ రిసోర్సెస్ -4, మొత్తం 260 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

అధికారి పనిపై జవాబుదారీతనం ఉండాలి : తహసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: రెవిన్యూ అధికారులు పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రతి అధికారి పనిపై జవాబుదారితనంగా పనిచేయాలని రెవెన్యూ సిబ్బందిపై తహసిల్దార్ శ్రీదేవి ఆగ్రహం చెందారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీఆర్వోల పనితీరుపై రెవెన్యూ అధికారుల పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకుని, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.రెవెన్యూ సేవల్లో వేగం, నాణ్యత మరియు పారదర్శకత ముఖ్యమన్నారు.అధికారులు కొందరు అవినీతిని ప్రోత్సహిస్తున్నారని మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు పనితనం మెరుగుపరుచుకోవాలన్నారు. ఉద్యోగం చాలా విలువైనది. ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేసి పని చేస్తే అది మీకు చెడును కలిగిస్తుందన్నారు. భూ సమస్యలపై రైతులు వస్తే నిర్లక్ష్యం సమాధానముతో వారిని వెనుతిరిగి పంపించడం లాంటివి చేయకూడదన్నారు. అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి ఈ సమస్య పరిష్కరించవలసిన అవసరం మీకు ఎంతైనా ఉందన్నారు. తలారివెట్టు ఇన్చార్జి వీఆర్ఓగా పుత్తేరి సచివాలయం వీఆర్వో గా సేవలందిస్తున్న వ్యక్తిపై ఉద్యోగం విలువ తెలుసుకుని మసులుకోవాలని మండిపడ్డారు. నీపై అనేకమైన అభియోగాలు తీవ్ర స్థాయిలో వస్తున్నాయి, రెవిన్యూ లో ఉద్యోగం చేయాలంటే ఉద్రేకం కాదు మనసుపెట్టి పనిచేయాలన్నారు. చిన్న వయసులోనే విధి నిర్వాహణలో ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే జీవితం చితికి పోతుందన్నారు. తీరు మార్చుకోకపోతే ఉద్యోగానికి ' వండ' కలుగుతుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సమస్యలు పరిష్కారం చేయకుండా మీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆగ్రహం చెందారు.రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలను పక్కనపెట్టి రియల్టర్ పనులు చేయడానికి అధికారులు ఆసక్తి చూపుతున్నారని, ఇది సరికాదని, తీరు మార్చుకోవాలని సిబ్బందిని హెచ్చరించారు.

ఏటీఎం సేవా చార్జీల ముసుగులో బ్యాంకర్ల దోపిడి

⇨ ఐదు ట్రాన్సాక్షన్స్ మించితే

ప్రతి ట్రాన్సాక్షన్‌కు రూ.24 రూపాయలు కట్

విశాలాంధ్ర-సత్యవేడు: ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించాలన్న ఉద్దేశంతో బ్యాంకర్లు ఏటీఎం సేవలను వినియోగంలోకి తీసుకొచ్చింది. ఇందుకు సంబంధించి వివిధ జాతీయ బ్యాంకులు ఏటీఎం మిషన్లను ఏర్పాటు చేసి వీటి ద్వారా 24 గంటలు నగదు డ్రాను చేసుకునే సదుపాయం బ్యాంకు ఖాతాదారులకు కల్పించడం జరిగింది. అయితే ఖాతాదారులు ఏటీఎం సేవలను వినియోగించుకోవడంలో కొంత సర్వీస్ ఛార్జీలను విధిస్తోంది. కానీ ఏటీఎం సేవా ముసుగులో బ్యాంకర్లు ఖాతాదారులను దోపిడికి గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తోంది. ప్రస్తుతం ఆర్బీఐ నిబంధనల మేరకు ఏటీఎం ద్వారా నెలలో ఐదు సార్లు ఉచితంగా ఖాతాదారులు నగదును డ్రా చేసుకునే వెసులుబాటు ఉంది. నగదు డ్రాకు సంబంధించి ఐదు సార్లు మించితే ప్రతి ట్రాన్సాక్షన్పై 24 రూపాయలు ఖాతాదారుల బ్యాంక్ అకౌంట్ నుంచి ఆటోమెటిగ్గా కట్ అవుతుంది. ఇది స్టేట్ బ్యాంక్ అయిన, కెనరా, డిసిసి బ్యాంకుతో సహా అన్ని జాతీయ బ్యాంకుల్లో అమలు అవుతుంది. ఇందులో ఏ బ్యాంకులో ఖాతా ఉంటే అదే బ్యాంకు సంబంధించిన ఏటీఎంలో మాత్రమే ఐదు సార్లు ఉచితంగా నగదు డ్రా చేసుకొని సదుపాయం ఉంది. అదే వేరే బ్యాంకు ఏటీఎం ద్వారా నగదు డ్రా విషయంలో నెలలో మూడు సార్లు మాత్రమే ఉచితంగా నగదు డ్రా చేసుకోవచ్చు. నెలలో మూడు సార్లు మించితే ఇతర బ్యాంకు ఏటీఎంలో ప్రతి ట్రాన్సాక్షన్పై 24 రూపాయలు ఖాతా నుంచి మాయమవుతుంది. ఏటీఎం మిషన్ నుంచి ఒకేసారి 500 తీసిన, 5,000 రూపాయలు తీసిన, 10,000 తీసిన ఒకే ట్రాన్సాక్షన్గా పరిగణించబడుతుంది. ఉదాహరణకు ఖాతాదారుడు వారి బ్యాంక్ అకౌంట్ ఉన్న ఏటీఎంలో వెయ్యి రూపాయలు చొప్పున నెలలో 20 సార్లు డ్రా చేస్తే ఐదు సార్లు ఉచితం పోను 15 ట్రాన్సాక్షన్లపై 360 రూపాయలు వారి బ్యాంకు ఖాతా నుంచి నగదు ఆటోమెటిగ్గా కట్ అవుతుందని బ్యాంక్ అధికారులు పేర్కొంటున్నారు. పైగా అకౌంట్ ఉన్న బ్యాంకు సంబంధించిన ఏటీఎం గాక ఇతర బ్యాంకు ఏటీఎంలో నగదు డ్రా చేసుకుంటే సర్వీస్ చార్జర్ కింద అధిక మొత్తంలో ఖాతాదారులకు నష్టం వాటిల్లే అవకాశాలు లేకపోలేదు. ఏటీఎం మిషన్లలో నగదు డ్రాకు సంబంధించి ప్రతి ట్రాన్సాక్షన్కు సర్వీస్ చార్జీల కింద 24 రూపాయలు విధించడంపై ఖాతాదారులు పలు పురు ఆందోళన చెందుతున్నారు. పైగా నగదు డ్రాకు సంబంధించి బ్యాంకుల వద్దకు వెళ్లి కౌంటర్ వద్ద తీసుకోవాలన్న గంటలకు కొద్ది క్యూ లైన్లో వేచి ఉండే పరిస్థితి తప్పడం లేదు. ఏటీఎం సేవలపై ప్రస్తుతం విధిస్తున్న సర్వీస్ ఛార్జీలు తగ్గించడంతోపాటు కనీసం నెలలో 10 ట్రాన్సాక్షన్లైనా ఉచితంగా అందించాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఈ మేరకు ఆయా బ్యాంక్ ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనీ ఎమ్మార్వోకు వినతి

విశాలాంధ్ర-పుంగనూరు: బాగున్నా నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు సోమవారం రోజున ఎమ్మార్వో రాముకి వినత పత్రాన్ని ఇవ్వడం జరిగింది దీనికి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి సిపిఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా మద్దతు తెలిపారు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల తరపున ఏఐటియుసి వెంకటరమణారెడ్డి సిపిఐ నాయకులు రామ్మూర్తి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మున్నా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం చట్టం 1996 ను 2006 సంవత్సరం మన రాష్ట్రంలో అమలులోకి తేవడం జరిగిందని అప్పటినుండి 12 రకాల సౌకర్యాలు భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు గత 2019 సంవత్సరంలో ఉన్న టిడిపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు సమకూర్చడం జరిగిందని తద్వారా కార్మికులకు సంక్షేమం అందించిందన్నారు ఆనాడు కార్మికులకు గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం సంక్షేమ బోర్డుకి వచ్చిన నిధులను దారుమర్లించి కార్మికుల పొట్ట కొట్టి 1217 జీవోను తీసుకురావడం జరిగిందన్నారు ఈ జీవో వలన కార్మికుల సంక్షేమం రోడ్డున పడిందన్నారు వెంటనే ఈ జీవోను కోటం ప్రభుత్వం రద్దుచేసి కార్మికుల సంక్షేమం కోసం పనిచేయాలని కోరుతున్నామన్నారు పెండింగ్లో ఉన్న 46 క్లైమ్లను కార్మికుల సంక్షేమం కోసం పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు పాల్గొన్నారు.

వేదోక్తంగా మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుం జయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి చందనం, నారికేళ్ళ, పసుపు, కుంకుమ, విభూతి వంటి వాటితో అభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరిం చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కుని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

పలు సమస్యలపై తహసీల్దారును కలిసిన ప్రజలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం పూతలపట్టు తాసిల్దారు రమేష్ కుమార్ ను మండలంలోని ప్రజలు పలు సమస్యలతో ఆయన్ని కలిసి పలు సమస్యలకు అర్జీలు అతనికి ఇచ్చారు అందులో భూమి సర్వే నిమిత్తం ఆన్లైన్ నమోదు కాలేదని పట్టాదారు పాస్ పుస్తకాలు నెలల గడుపుతున్న ఇంతవరకు ఇవ్వలేదని ఇంటి పట్టాల నిమిత్తం నూతనంగా బియ్యం కార్డులో మంజూరు చేయించాలని అర్జీలు ఆయన దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు ఇంటి స్థలాలు వ్యవసాయ పొలాలు సర్వే చేయించాలని పలువురు ఆయనకు అర్జీలు రూపంలో ఇచ్చారు ఈ విషయమై ఆయన తన పరిధికి సంబంధించిన సమస్యలను రెండు మూడురోజుల్లో పరిష్కారం చేస్తామని సమస్యల కోసం వచ్చిన ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని అందరూ గుర్తించుకునే సమస్యలు ఉన్నవారు ఆ సమస్యలన్నీ తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

చంద్రగిరి పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించండి

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు దేవర మనోహర్ వినతి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ప్రకృతి వనరులకు పుట్టినిల్లు. అలాగే తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారిమెట్టు, తిరుచానూరు, శ్రీనివాస మంగాపురం, రాయలచెరువు, శ్రీకృష్ణ దేవరా యల కాలం నాటి చారిత్రాత్మక కోట వంటి పర్యాటక ప్రాంతాలు పుష్కలంగా ఉన్నాయని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా తిరుపతి పర్యటనలో ఉన్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దేశవిదేశాల నుంచి లక్షల మంది భక్తులు తిరుమలలో వెలసిన ఉన్న శ్రీ వైకుంఠ నాథుని దివ్యదర్శనం కోసం వస్తుంటారు. తిరుపతికి ఆనుకుని ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో సరైన వసతులు లేక పర్యాటక ప్రాంతాల సందర్శన చేసుకోలేక భక్తులు వెనుదిరుగుతున్నారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం దర్శించుకుని అక్కడి నుంచి రాయలచెరువు సందర్శించుకునే వెసులుబాటు కల్పించాలి. అక్కడి నుంచి శ్రీకృష్ణ దేవరాయల కాలం నాటి కోట, తలకోన, కళ్యాణి డ్యాం, శ్రీవారిమెట్టు, శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం చేయవచ్చు. మొత్తం టూర్ కు సంబంధించి ప్యాకేజీతో ట్రావెల్ ట్రిప్ లు ఏర్పాటు చేస్తే పర్యాటకంగా అభివృద్ధి చెందడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తలకోన ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రభుత్వానికి ఆర్థికంగా దోహదపడుతుంది. రాయలచెరువు, కళ్యాణి డ్యాం లలో బోటింగ్ ఏర్పాటుతో కూడా పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటాయని దేవర మనోహర్ పేర్కొన్నారు. పై అంశాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మంత్రి కందుల దుర్గేష్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పై అంశాలను పరిగణనలోకి తీసుకుని పర్యాటక అభివృద్ధికి సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు మహిళా కళాశాలలో రోటరీ క్లబ్, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా క్లబ్ సభ్యులు విద్యార్థినిలు మొక్కలను నాటారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. రోటరీ క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యమని చెట్లు తగ్గిపోతూ ఉన్నాయని కొన్ని సంవత్సరాలకి మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, దశరథ రామిరెడ్డి, ముని గిరీష్, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీధర్, హనుమంతరావు, గాయత్రి, ప్రశాంతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపు మేరకు తిరుపతి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం అర్బన్ తహసీల్దారుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భవన నిర్మాణ సంఘం నగర అధ్యక్షులు ఉప్పు బాబు శెట్టిపల్లి రవి పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ను గత వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 1214 ను ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయం చేసి బోర్డులో ఉన్న 1200 కోట్ల రూపాయలను ప్రభుత్వ అవసరా లకు దారి మళ్లించిందన్నారు. గత ఎన్నికల సమ యంలో కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పున ప్రారంభిస్తామని పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కార్మికులందరి చేత ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి సంవత్సర కాలం పూర్తయిన ప్పటికీ కూడా ఇంతవరకు సంక్షేమ బోర్డు ఊసే ఎత్తకపోవడం అత్యంత బాధాకరమన్నారు, ఈ విషయమై భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం మేరకు తిరుపతిమండలంలోని కార్మికులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను పోస్ట్ కార్డులు వేసి తద్వారా కార్మిక సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లి సంక్షేమ బోర్డు సాధించుకోవాలని పిలుపునిచ్చారు, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రారంభించి పెండింగ్లో ఉన్న 46వేల క్లైములకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మంజునాథ్ భాస్కర్ పాల్గొన్నారు.

ఏర్పేడు మండల సిపిఐ కార్యదర్శిగా సర్దార్ శివ, సహాయ కార్యదర్శిగా రమేష్

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ప్రకటన

విశాలాంధ్ర-తిరుపతి: భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పేడు మండల మహాసభ సర్దార్ శివ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ హరినాధ రెడ్డి పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి మురళి పాల్గొని ప్రసంగించారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పేడు మండల మహాసభలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పేడు మండల సిపిఐ కార్యదర్శిగా సర్దార్ శివ, సహాయ కార్యదర్శిగా రమేష్ వీరితో పాటు 9 మందితో కమిటీ ఎన్నుకున్నట్లు నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ప్రకటన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో పెద్ద ఎత్తున ప్రజలు, కార్మికులు, రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ప్రజల పక్షాన అగ్రభాగాన ఉంటూ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, వ్యతిరేక విధానాలు పైన సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పోరాటాలకు అండగా సిపిఐ నిలుస్తుందని తెలిపారు. ఈ మహాసభలో 09 మందిని ఏర్పేడు మండల సిపిఐ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

దోమల నుండి రక్షించుకుందాం డెంగ్యూ వ్యాధిని తరిమికొడదాం

సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య

విశాలాంధ్ర-రేణిగుంట: దోమల నుండి రక్షించుకుందాం డెంగ్యూ వ్యాధిని తరిమికొడదాం అంటూ సోమవారం తారకరామా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రామకృష్ణాపురం గ్రామం నందు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య మాట్లాడుతూ డెంగ్యూ మాసో త్సవాల్లో భాగంగా అవగాహన నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు. డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమ పుట్టుక, పెరుగుదల దోమలు పుట్టకుండా కు ట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు అనుగుణంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వినియోగం లేని పాత సామగ్రిని తొలగించాలన్నారు దోమతెరలు వాడాలని సూచించారు. కాశి వడపోసిన నీళ్ల తాగాలన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు. అనంతరం హెల్త్ సూపర్వైజర్ పుష్ప లత మాట్లాడుతూ అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమల నివారణకు రాత్రిపూట వేపాకు పొగవేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి. శైలజ, ఏ.ఎన్.ఎం నీలవేణి, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు, చాముండేశ్వరి, దేవి, తులసి, 104 సిబ్బంది సురేష్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

గూడూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా జి.శశి కుమార్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణం లోనీ రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో సిపిఐ గూడూరు నియోజ కవర్గ రెండోవ మహా సభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరైనారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ప్రధానంగా ఫై ఓవర్ బ్రిడ్జి, పంబ లేరు బ్రిడ్జి, లను త్వరగా పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తేవాలన్నారు. నిరుపయోగంగా ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ను వినియో గంలోకి తేవాలని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని సమస్యలపై నిరంతరం పోరాటం చేయాల న్నారు. అనంతరం త్వరలో సూళ్లూరు పేటలో జరిగే జిల్లా మహా సభలును విజయవంతం చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. గూడూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ను మహా సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 29 మంది నూతన సమితిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. నూతన నియోజక వర్గ కార్యదర్శిగా ఎన్నికైన జి.శశి కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ఎన్నో ఏళు నుంచి అభివృద్ధికి నోచుకొని అంబేద్కర్ భవనాన్ని అభివృద్ధి చేయాలన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సీఎం సహాయ నిధి... పేదలకు వరం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు నియోజకవర్గంలో అనారో గ్యంతో బాధపడుతున్న ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని ఎవరైనా అనారోగ్యంతో ఉన్నవారు పార్టీ కార్యాలయంలో సంప్ర దించాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 24 మందికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 19 లక్షల 66 వేల, 26 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఒక కోటి 50 లక్షల రూపాయలు సీఎం సహాయనిధి ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, పులిమీ శ్రీనివాసులు, కిషోర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, మట్టం శ్రావణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చియ్యవరంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చియ్యవరం లో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గాలి మురళి నాయుడు, రాఘవులు, వేమాలయ్య, రామయ్య, వెంకటేశులు, మాధవయ్య, వెంకట్రామానాయుడు, మునిరాజా లెక్కల మురళి నాయుడు, చింతబట్ల భాస్కర్ నాయుడు, మోహన్ నాయుడు, తాతయ్య, బయ్యా రెడ్డి, రాజేంద్ర, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, సుశేఖర్ నాయుడు, శంకరనాయుడు, వెంకటసుబ్బయ్య, రాంచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న నారా లోకేష్

- స్కిట్ కళాశాల పునఃప్రారంభం
- ఫలించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కృషి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మాట నిలబెట్టుకున్నారు. పాదయాత్ర హామీ మేరకు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పునః ప్రారంభించారు. ఆయన మిత్రులు, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కృషితో స్కిట్ కళాశాలకు మళ్లీ ప్రాణం వచ్చింది. రెండవ విడత కౌన్సిలింగ్ లో విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవడానికి ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ కళాశాల జేఎన్ టీయూ పరిధిలో ఉంటుంది. ప్రస్తుతానికి ఈ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు అనుమతించారు. సీఎస్ డీ, సీఎస్ఈ, సీఎస్ఎం, ఈసీఈ, ఈఈఈ బ్రాంచిలు నిర్వహిస్తారు. ఒక్కొక్క కోర్సులో 66సీట్లు వంతున మొత్తం 330సీట్లు కేటాయించారు. ఏడాదికి రూ.70వేలు వంతున ఫీజు నిర్ణయించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో 1997లో ఏర్పాటు చేశారు. అప్పటి శాసన సభ్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కృషితో ఈ కళాశాల పురుడు పోసుకుంది. మొదట్లో కాసాగార్డెన్ లో తరగతులు నిర్వహించారు. ఆ తరువాత పూతలపట్టు-నాయుడుపేట ప్రధాన రహదారి పక్కనే 55 ఎకరాల విస్తీర్ణంలో స్కిట్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించారు. అప్పట్లో ఈ కళాశాలలో సివిల్, సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్ బ్రాంచిలు నిర్వహించేవారు. ఆ తరువాత కొంతకాలానికి ఇక్కడ పాలిటెక్నిక్ కళాశాలకు కూడా సాంకేతిక విద్యాశాఖ అనుమతి ఇచ్చింది. ఒకవైపు ఇంజనీరింగ్, మరోవైపు పాలిటెక్నిక్ విద్యార్థులతో ఈ కళాశాల కళకళలాడేది. స్కిట్ కళాశాల విద్యార్థి అంటే ఎంతో గౌరవం ఉండేది. కేజీ నుంచి పీజీ ఈ కళాశాలలో విద్యావకాశాలు కల్పించాలని బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కలలు కన్నారు. ఈ విషయం ఆయన పదేపదే చెప్పేవారు. వర్గపోరు....ఆదిపత్యం కోసంసుమారు రెండు దశాబ్దాల పాటు ఈ కళాశాల ఎంతో సవ్యంగా సాగింది. అయితే కొంతమంది స్వార్థపరులు ఆదిపత్యం కోసం వర్గపోరుకు శ్రీకారం చుట్టారు. కళాశాల అధ్యాపకులు వర్గాలుగా విడిపోయారు. చదువుకంటే ఆదిపత్య పోరుకు వీరు అధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. వీరి మూలంగా ఈ కళాశాలలో విద్యాప్రమాణాలు పడిపోతూ వచ్చాయి. దీంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి పోతూ వచ్చింది. అధ్యాపకులు, సిబ్బందికి వేతనాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడింది. దీంతో ముక్కంటి ఆలయం తరపున నెలకు సుమారు రూ.25లక్షల వంతున వేతనాలు చెల్లిస్తూ కొంతకాలం కళాశాల నడిపారు. ఆ తరువాత తాము ఈ భారం భరించలేమని ఆలయం వారు చేతులెత్తేశారు. ఈ విషయం దేవదాయ శాఖ కమిషనరుకు చెప్పి... 2021 డిసెంబరు 31వ తేదీన కళాశాల మూసేశారు. అక్కడ ఉన్న విద్యార్థులను ఇతర కళాశాలలకు పంపారు. కళాశాలలో పనిచేసే సిబ్బంది సేవలు ప్రస్తుతం అవసరం లేదంటూ నిలిపేశారు. అప్పటి నుంచి కళాశాల మూతపడింది. వైసీపీ హయాంలో ఈ కళాశాల మళ్లీ తెరిపించాలని అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సార్లు మొరపెట్టుకున్నారు. అయినా ఆయన పట్టించుకోలేదు. దీంతో కళాశాల పునః ప్రారంభానికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వ రాకతో... ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడటం... తన పాదయాత్రలో స్కిట్ కళాశాలను మళ్లీ తెరిపిస్తానని హామీ ఇచ్చిన నారా లోకేష్ మానవ వనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకోవడంతో ఈ కళాశాలపై మళ్లీ ఆశలు చిగురించాయి. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తన ఎన్నికల హామీ మేరకు స్కిట్ కళాశాల మళ్లీ తెరిపించడానికి తీవ్రంగా కృషి చేశారు. తన బాల్య స్నేహితుడైన నారా లోకేష్ తో స్కిట్ కళాశాల విషయమై ప్రత్యేకంగా చర్చించారు. ఎలాగైనా ఈ విద్యాసంవత్సరంలోనే ప్రవేశాలు జరిగే విధంగా చూడాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. దీంతో నారా లోకేష్ వెంటనే అనంతపురం జేఎన్టీయూ అధికారులతో చర్చించారు. స్కిట్ కళాశాల పరిశీలనకు ప్రత్యేక బృందాన్ని నియమించారు. వీలైనంత త్వరగా నివేదిక అందచేయాలని వారిని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో ఆగమేఘాలపై సాంకేతిక విద్య అధికారులు కదిలారు. జేఎన్ టీయూ అధికారులతో చర్చించారు. మరోవైపు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కూడా నిత్యం అధికారుల వెంట పడ్డారు. నారా లోకేష్, బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇద్దరి కృషితో స్కిట్ కళాశాల మళ్లీ తెరచుకుంటోంది. దీంతో తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు.

కార్మికులకు అండగా ఎర్రజెండా

విశాలాంధ్ర-తిరుపతి: స్కీమ్ వర్కర్స్ ను సర్వీస్ పేరిట వారికి తగిన వేతనం ఇవ్వడంలేదన్నారు. అన్ని రంగాల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇకనైనా అందరూ సంఘటిత మై హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటియుసి జిల్లా కన్వీనర్ కల్లూరు జాన్ మాట్లాడుతూ కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అనంతరం ఆగస్టు 3, 4వ తేదీల్లో సూళ్లూరుపేట లో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం పట్టణ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని శాఖలను చైతన్యం చేసి గతంలో లాగా మరల కమ్యూనిస్టు పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలిపారు అనంతరం వీధి వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ వి నరసింహులు మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కొన్ని వార్డుల్లోనైనా పోటీ చేసి గెలుపొందాలని పిలుపునిచ్చారు గతంలో దేశంలో కాంగ్రెస్ కమ్యూనిటీ కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉండేవని ఇది ప్రజల కోసమే పని చేశాయని నేడు ఆ పరిస్థితులు కనిపించడం లేదని ప్రజలు ఇకనైనా కమ్యూనిస్టు పార్టీల వైపు చూసి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని తెలిపారు అనంతరం 19 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు చారు ఈ కార్యక్రమంలో ఏ టు సి నాయకులు బాలాజీ నరేష్ మునీంద్ర ఏ ఐ ఎస్ ఎఫ్ ఏ సాయి వరుణ్ కుమార్ భాష ముని చంద్ర బలరామ నాయుడు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కచేపల్లి అంకయ్య మూడు మండలాల సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి గుంతలో పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-పుంగనూరు: చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాజులూరు గ్రామానికి చెందిన బాబు కుమారుడు. ధీరజ్ పది సంవత్సరాలు ఆదివారం స్కూలు సెలవు రోజు కావడంతో గ్రామ సమీపంలో ఆడుకుంటూ నీటి గుంతలో పడి మునిగి చనిపోయాడు. మధ్యాహ్నం నుంచి బాలుడు కనబడకపోవడంతో చుట్టుపక్కల కుటుంబ సభ్యులు గాలించారు. బాలుడి మృతదేహం నీటి గుంతలో లభ్యం కావడంతో బోరున విలపిస్తున్న తల్లిదండ్రులు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

తిరుమలకుప్పం గ్రామపంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు, పుత్తూరు రూరల్ మండల క్లస్టర్ ఇంఛార్జి గంజి మాధవయ్య ఆధ్వర్యంలో పుత్తూరు రూరల్ మండలం తిరుమలకుప్పం గ్రామపంచాయతీ బూత్ నంబరు 93, రాజులకండ్రిగ ఎస్టీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ, హేమంత్, బూత్ ఇంఛార్జి ఈశ్వర్ ప్రసాద్, టీడీపీ నాయకులు కిషోర్, రామ్ కుమార్, గణపతి, హరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ ఆలయం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండీ లెక్కింపు ద్వారా రూ. 77,83,633 ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు ఆలయంలో 35 రోజులు గాను నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదు తో పాటు 21 గ్రాముల బంగారం 394 గ్రాముల వెండిని భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించారన్నారు. అదేవిధంగా హుండీ ద్వారా రూ 57,057 లు ఆదాయం వచ్చిందన్నారు వీటన్నింటితో పాటు పలు రకాలకు చెందిన విదేశీ కరెన్సీ ని అమ్మవారికి సమర్పించారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవకులు పోలీసులు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

పులివర్తి లక్ష్మీ భారతికి నివాళులు అర్పించిన మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత పులివర్తి లక్ష్మీ భారతి కి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నివాళు లర్పించారు. సోమవారం పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం పులివర్తి నాని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంశ్రీ స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 24 రోజులకు రాబడిన ఆదాయం 1,81,84,138 రూపాయలు, బంగారం 40 గ్రాములు, వెండి 790 గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా 21,032 రూపాయలు. నిత్య అన్నదానం హుండీ ద్వారా 53,031 రూపాయలు. ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ పెంచల కిషోర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, డి.ఈ.ఓ సాగర్ బాబు, ఏఈఓలు - ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తీర్చేది కమ్యూనిస్టు పార్టీలే

విశాలాంధ్ర-తిరుపతి: వెంకటగిరిలో స్థానిక పాలకేంద్రం సెంటర్ వద్ద గల వసంత కృష్ణ కళ్యాణమండపంలో వెంకటగిరి సిపిఐ నియోజకవర్గ మహాసభ సోమవారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ మరియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే.రాధాకృష్ణ మాట్లాడుతూ దేశంలో సమస్యలు తీర్చేది ఏది కమ్యూనిస్టు పార్టీలే నాయకులేననిరుపేదల పక్షాన నిలిచేది ఎర్ర జెండా అని, దోపిడీ వ్యవస్థ ఉన్నంత కాలం కమ్యూనిస్ట్ అవసరమని పేర్కొన్నారు. పేదల, బడుగు ,బలహీన వర్గాల అభ్యునతే ధ్యేయం సీపీఐ లక్ష్యం అన్నారు.వంద ఏళ్లుగా సీపీఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు, కర్షకులు, పేదల పట్ల నిలిచిందన్నారు. ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్ట్ లే అని పేర్కొన్నారు అనంతర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గవర్నర్ ల వ్యవస్థతో ప్రజా స్వామ్యాన్ని కునిచేస్తున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల కు కొమ్ము కాస్తూ కార్మికుల హక్కులను కాలరస్తోందన్నారు.డబుల్ ఇంజన్ సర్కార్ పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దగ చేస్తున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లు పేరుతో పేదల పై విద్యుత్ భారాన్ని మోపాయన్నారు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణ ఏ మాట్లాడుతూ. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలు కావడం లేదన్నారు. ఇటీవల ఇచ్చిన తల్లికి వందనం పథకం అనేక షరతులు విధించి ప్రజలకు ఇచ్చారని ఎద్దేవా చేశారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-తిరుపతి: భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర పిలుపుమేరకు వెంకటగిరి మండలం తహసీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతర రాధాకృష్ణ బిల్డింగ్ వర్క యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ను గత వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 1214ను ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయం చేసి బోర్డులో ఉన్న 1200 కోట్ల రూపాయలను ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించిందన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పున ప్రారంభిస్తామని పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కార్మికులందరి చేత ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ కూడా ఇంతవరకు సంక్షేమ బోర్డు ఊసే ఎత్తకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ విషయమై భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం మేరకు వెంకటగిరి మండలంలోని కార్మికులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను పోస్ట్ కార్డులు వేసి తద్వారా కార్మిక సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లి సంక్షేమ బోర్డు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రారంభించి పెండింగ్లో ఉన్న 46వేల క్లైములకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వరుణ్ కుమార్ రామకృష్ణ తిరుమల వెంకటేష్ ఏఐటీయూసీ నియోజకవర్గ కన్వీనర్ కల్లూర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

ఎంపీడీఓ రామచంద్రతో ఎంపీపీ ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికై కలిసి కట్టుగా కృషి చేద్దామని, కేంద్రం నుంచి వచ్చే ఉపాధి నిధులను గ్రామాల అభివృద్ధికి విరివిగా ఖర్చు చేసేలా ఒక ప్రణాళికను తయారు చేసుకోవాలని ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఎంపీడీఓ రామచంద్ర, పలువురు ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన మండల పరిషత్ నిధుల నుంచి అత్యవసర పనులకు నిధులు ఇవ్వాల్సిందేనని, అక్కడ నిధులు లేవని చెప్పడం వల్ల అక్కడి ప్రజలతో పాటు స్థానిక ఎంపీటీసీ ఇబ్బందిపడే పరిస్థితి ఉంటుందన్నారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, దోమల నివారణ, వీధి లైట్లు నిర్వహణ వంటి పనులకు అధిక ప్రాధాన్యతను కల్పించాలన్నారు. మఠం భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని పంచాయతీలకు పన్నులు కడుతున్న వారికి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, పన్ను కట్టించుకున్నపుడు వారికి మౌళిక సౌకర్యాలు కల్పించే బాధ్యత పంచాయతీలు, మండల పరిషత్‌పై ఉంటుందన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నానితో కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎంపీడీఓ రామచంద్ర తెలియపరచగా తప్పకుండా చర్చించి పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఉపాధి నిధులను మండల పరిషత్ ఆధ్వర్యంలో ఎంపీటీసీల ద్వారా కొంత మేరకు ఖర్చు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో సిమెంటు రోడ్లు నిర్మాణంకు అవసరమైన విధంగా ప్రణాళికలను తయారు చేయాలన్నారు. అలాగే చెరువుల తవ్వకాలకు యంత్రాలను ఉపయోగించవచ్చన్న నిబంధన అక్కడక్కడ అమలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఆ విషయంపై ఆరా తీసి అది నిజమే అయితే తిరుపతి రూరల్ మండలంలోని పాడి చెరువు, అవిలాల చెరువు, పేరూరు చెరువు, పద్మావతీ పురం వద్దనున్న పెద్ద చెరువుల్లో పూడికతీత పనులు చేయించేలా చూడాలన్నారు. దీనిపై ఎంపీడీఓ రామచంద్ర సానుకూలంగా స్పందించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఇన్వెస్టర్ సెర్మనీ



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం జయరామరావు వీధిలో గల శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం ఇన్వెస్టర్ సెర్మనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు స్కూల్ పీపుల్ ఎలక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ సీఐ డి గోపి హాజరయ్యారు. ఎన్నికల్లో ఎంపికైన విద్యార్థులకు స్కూల్ కెప్టెన్ బ్యాడ్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ గోపి మాట్లాడుతూ... విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు మెరుగుపరచుకుని భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ప్రిన్సిపల్స్ సుకన్య, ప్రిన్సిపల్ సుధాకర్, డీన్ రమేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ గిరిజ, ఏవో శివకృష్ణమరాజు, అర్చన పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత యూనిఫారం పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట గ్రామంలో పారిశుధ్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులకు ఉచితంగా యూనిఫారం, బట్టల సోపులు, దువ్వెన సోపులు, కొబ్బరి నూనె, పురుషులకు బూట్లు, మహిళలకు చెప్పులు వంటి నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఎన్. సుబ్బరామి రెడ్డి, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ బి. గోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్మికులకు యూనిఫారం, మరికొన్ని నిత్యవసర వస్తువులు చేశారు. ఈ సేవా కార్యక్రమాలు 2018 నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జన్మభూమి కార్యక్రమం సందర్భంగా పారిశుధ్య కార్మికుల సమస్యలను చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పులివర్తి నాని దృష్టికి బిరుదాల భాస్కర్ రెడ్డి తీసుకెళ్లిన నేపథ్యంలో, నాని స్పందించి వేతనాన్ని రూ.5,000 నుండి రూ.10,000కి పెంచినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓ. కేశవులు శెట్టి, మాజీ ఎంపీటీసీ ఎస్. సరస్వతి, పద్మమ్మ, జి. సుబ్రమణ్యం, ఎస్. వెంకటేష్ నాయుడు, టి. లక్ష్మీనారాయణ, పి.మనోహర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనవాణిలో ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో సోమవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అర్జీలు స్వీకరించారు. జనవాణి లో తమ సమస్యల్ని తెలిపుకునేందుకు వివిధ జిల్లాల నుంచి ప్రజలు వచ్చారు. అధికారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఫోన్ చేసి తక్షణం పరిష్కారమయ్యే సమస్యలనుపరిష్కరించారు. రెవెన్యూ, ఆర్థిక సాయం, మోసాలకు సంబంధించిన వాటిని ఆయా శాఖల అధికారులకు ఫిర్యాదులను కార్యాలయ సిబ్బంది పంపనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి, బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తోళ్ళ మంజునాథ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శివపార్వతి, లీగల్ సెల్ ప్రతినిధి శివ, తిరుపతి జనసేన నాయకులు రాజారెడ్డి, బాబ్జీ, పూల చందు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర–చిత్తూరు : చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో సంతపేట బజారు వీధిలో ఆర్యవైశ్య సంఘం నిర్మించే భవనానికి సోమవారం ఉదయం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ చేశారు. పునాది నిర్మాణానికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు సునీల్ కుమార్ చౌదరి, స్థానిక నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోమవారం 48వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు నమోదు పరిశీలించి సమయపాలన పాటించాలన్నారు. వార్డు పరిధిలో సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు.

రేపు ముక్కంటి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం ఈ నెల 30వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుంచి లెక్కించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయ ఉద్యోగులు ఈ లెక్కింపు కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

3న బాల్ బాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపిక

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణలో వచ్చే నెల 3వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక జరుగుతుందని ఆ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి.బాలాజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్స్, సీనియర్స్ ఎంపిక చేస్తామన్నారు. సబ్ జూనియర్స్ క్రీడాకారులు 2010 జనవరి 02 తరువాత జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, బ్లడ్ గ్రూప్ సంబంధిత రికార్డ్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. అదేవిధంగా క్రీడాకారులు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమనకు చిత్తూరు జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటస్వామి, చైర్మన్ జగన్నాథనాయుడు, అసోసియేషన్ సభ్యులు పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు జి.క్రాంతి 9293923367, 9848295471, 7013754776 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ..
గోవిందమాల భక్తుడి దుర్మరణం

విశాలాంధ్ర–పుత్తూరు: దైవదర్శనం కోసం వ్యయ ప్రయాసాలతో కాలినడకన తిరుమలకు బయలుదేరిన ఓ గోవిందమాల భక్తుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణ పాలైన ఘటన మండల కేంద్రమైన నారాయణవనంలో సోమవారం చోటు చేసుకొంది. ఎస్ఐ కథనం మేరకు.. తమిళనాడుకు చెందిన ఎన్. బాలసుబ్రమణ్యం(50) రెండు రోజుల క్రితం ఇంటి నుంచి భక్త బృందంలో కలిసి తిరుమలకు కాలినడకన బయలు చేరాడు. సోమవారం తెల్లవారు జామున నారాయణవనం వద్ద గుర్తు తెలియని వాహనం వెనక నుంచి ఢీ కొట్టి వెళ్లిపోగా, బాలసుబ్రమణ్యం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సహ చట్టంతో ప్రజాస్వామ్యం బలోపేతం

విశాలాంధ్ర–పుత్తూరు: భారతదేశ ప్రజాస్వామ్యాన్ని సమాచార హక్కు చట్టం బలోపేతం చేస్తుందని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. సమాచార హక్కు చట్టం ఏర్పడి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సు సోమవారం జరిగింది.ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ సహ చట్టం వల్ల అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు పౌరులకు బాధ్యత వహిస్తారని, దేశంలో అవినీతి తగ్గుతుందని, పౌరులు తమ హక్కులను సమర్ధవంతంగా వినియోగించుకుంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.వ్యాసరచన పోటీలో బి బి ఏ తృతీయసంవత్సరం చదువుతున్న పి.లావణ్య, ఎం.జెస్సి, పి.కుసుమ లు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందారు. ఉపన్యాసం పోటీలో బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్న పి.వి.ఉమ, పి. గీత, పి. కీర్తిప్రియలు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందారు. కళాశాలలో ప్రథమ స్థానం పొందినటువంటి విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో పోటీలకు హాజరవుతారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, అధ్యాపకులు ఏ.నాగేశ్వరరావు, డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ జి. గంగయ్య, కే. సావిత్రి, సూర్య బాబు, డాక్టర్ వి.వాసవి, డాక్టర్ పి.వరలక్ష్మి,డాక్టర్ శ్రీనివాసులు, బాబురావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం భేష్

విశాలాంధ్ర–బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం భేష్ గా ఉన్నదని విద్యార్థిని విద్యార్థులు తెలియజేస్తున్నారు. సన్న బియ్యంతో చేసినటువంటి అన్నం సాంబారు కోడిగుడ్డు స్వీటు అన్నీ కూడా బాగున్నాయని వారు తెలియజేస్తున్నారు. గతం కన్నా ఇప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధపై వారు హర్షాన్ని వ్యక్తం చేశారు. తమకు అందించినటువంటి స్కూల్ డ్రెస్సులు బూట్లు రాధాకృష్ణ మిషన్ వారి బ్యాగులు చాలా బాగున్నాయి అని వారు సంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. ఈ విధంగా ప్రభుత్వం సహకరించడం వల్ల చదువులో కూడా ప్రభుత్వ పాఠశాలను ముందు స్థాయిలో ఉంచడానికి ప్రయత్నిస్తామని, బాగా చదువుకొని తమ పాఠశాలకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీపతి మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు బాగున్నాయని, పిల్లలు చదువుకోవడానికి పాఠశాల భవనాలు పూర్తి కావలసి ఉన్నదని, పాత భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్న కారణం చేత రూములు చాలట్లేదని, వెంటనే కొత్త భవనాలను పూర్తిచేసి అందించినట్లయితే బాగుం టుందని, ఈ సందర్భంగా తెలియజేశారు.

పేదలకు అండగా నిలిచేది సీపీఐ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: పేదలకు అండగా నిలిచేది సీపీఐ మాత్రమే అని ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి మండలం ముళ్ళపూడి ఎస్టీ కాలనీలో మండల మహాసభ మించల శివకుమార్ అధ్యక్షతన జరిగిన మహాసభకు జనమాల గురవయ్య పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి సభలో మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతే ధ్యేయం సీపీఐ లక్ష్యమన్నారు. 100 ఏళ్ళుగా సిపిఐ పార్టీ ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు కర్షకులు పేదల పట్ల నిలిచిందన్నారు ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వం ధరలు తగ్గించడంలో పూర్తిగా విఫలమైందన్నారు గవర్నర్ల ల వ్యవస్థలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన తల్లికి వందనం మహిళలకు నెలకు 1500 అన్నదాత సుఖీభవ 50 సంవత్సరాలకే పింఛన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా సిపిఐ తిరుపతి జిల్లా మహాసభలు ఆగస్టు 3 4 5 తేదీలలో సూళ్లూరుపేట పట్టణములో జరిగే సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల కార్యదర్శి వైఎస్ మనీ ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు కార్తీక్, మురళి, జనార్దన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు, రాజయ్య, మణి, నరసింహారావు, బత్తమ్మ, ఈశ్వరమ్మ, గోవిందయ్య, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మండల పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

విశాలాంధ్ర–బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల పరిధిలోని తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం విజయవంతంగా జరుగుతున్నది. ఈ సందర్భంగా రామసముద్రం గ్రామ పరిధిలో సోమవారం ఈ ప్రోగ్రామ్ను నిర్వహించడం జరిగినది. ఆ గ్రామ పరిసరాలలోని గర్భవతులు మధుమేహ వ్యాధి బిపి తదితర దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న రోగులకు మరియు సాధారణ సమస్యలతో వచ్చినటువంటి వారికి వైద్య సహాయం అందించి మందులను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఈ అరుణ్ కుమార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూతమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అనేక గ్రామాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరికి కేస్ స్టడీ రూపంలో వైద్య సహాయం అందిస్తున్నామని, ఇద్దరు డాక్టర్లు ఉన్న తమ వైద్యశాలలో ఒకరు వైద్యశాలలో సేవలు అందిస్తుండగా ఇంకొకరు 104 సహాయంతో ప్రతి గ్రామం లోను పర్యటించి వైద్య సౌకర్యాలను కల్పిస్తున్నామని, ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకొని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చునని తెలియజేశారు. ఈ ప్రోగ్రాంలో ఆరోగ్య సిబ్బందితో పాటు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ హెచ్ ఎస్, తిరుమలమ్మ ఉపాధ్యాయురాలు షాహినా ఎం ఎల్ హెచ్ పి పూర్ణ ఏఎన్ఎం సుజాత విమల ఆశా వర్కర్ ధనకోటి పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో ఆకట్టుకున్న గోదాంకితావధానం

విశాలాంధ్ర–తిరుపతి రూరల్: తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యాయన శాఖ, శ్రీ కృష్ణ దేవరాయ సత్సంగ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గోదాంకితావధానము అందరినీ ఆకట్టుకుంది. గోదాదేవి అవతారోత్సవం సందర్భంగా సోమవారం వర్సిటీలో నిర్వహించిన గోదాంకితావధానంకు టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డాక్టర్ మేడసాని మోహన్ అవధానిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగంలో శ్రీమన్నారాయణుని ప్రాశస్త్యాన్ని, ఔన్నత్యాన్ని భక్త లోకానికి తెలపడం కోసం గోదాదేవి అవతరించదని, తాను అలంకరించుకున్న పుష్పమాలతో శ్రీవారి అర్చామూర్తిని అలంకరించిన భక్తురాలుగా చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. అనంతరం మహిళా పృచ్ఛకులు అడిగిన ప్రతిదానికి చక్కగా సమన్వయం చేసుకుంటూ అవధానాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. అంతకు ముందు వర్సిటీ వీసీ ఆచార్య ఉమ మాట్లాడుతూ గోదాదేవి వైష్ణవులలో పన్నిద్దరాళ్వారులలోని ఏకైక మహిళా భక్తురాలుగా భగవంతుడిని కీర్తిస్తూ ఆమె గానం చేసిన పాశురాలు తిరుప్పావై పాశురాలుగా నేటికీ ధనుర్మాసంలో రోజుకొక పాశురం చొప్పున వైష్ణవాలయాలలో ఆలపిస్తారన్నారు. తమిళ నాడులోని విల్లిపుత్తూరులో గోదాదేవి ఆలయం ఉందని, ఆమె ధరించిన మాలను శ్రీవారి బ్రహ్మోత్సవాలలో గరుడోత్సవంకు ఊరేగింపుగా తీసుకువచ్చి మలయప్ప స్వామికి ధరింప చేస్తారన్నారు. ఆ విధానాన్ని ఆనాటి శ్రీ కృష్ణదేవరాయలు అనుసరించడంతో నేటికీ కొనసాగుతు వుండటం విశేషమన్నారు. తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి మాట్లాడుతూ గోదాదేవి అవతారోత్సవం సందర్భంగా గోదాంకితావధానం జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. తాను ధరించిన మాలను దేవునికి సమర్పించిన గోదాదేవి భక్తిని కొనియాడుతూ ఆ భక్తురాలి చరిత్రను కావ్యంగా మలచిన శ్రీకృష్ణదేవరాయలు ఎన్నటికీ ప్రశంసనీయులేనన్నారు. ఆచార్య నిర్మల తమ్మారెడ్డి మాట్లాడుతూ మేడసాని మోహన్తో తనకున్న గురు శిష్యుల బంధాన్ని తెలుపుతూ తమ శిష్యుడు తనకన్నా విజ్ఞానం కలిగి ఉండటం, అపూర్వ సత్కారాలను పొందటం ఒక గురువుగా తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ అధినేత్రి ఇమ్మని దీపా వెంకట్ మాట్లాడుతూ ఇంతటి అత్యున్నతమైన కార్యక్రమానికి తనను ఆహ్వానించడం తన పూర్వ సుకృతమని, తన తండ్రి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలుగు భాషపై గల మక్కువను ఆమె గుర్తు చేస్తూ డాక్టర్ మేడసాని మోహన్ కృషిని ప్రశంసించారు. ఈ అవధానంలో పృచ్ఛకం విదుషీమణులుగా నిషిద్ధాక్షరి ఆచార్య సి. లలితా రాణి, న్యస్తాక్షరి డాక్టర్ యువశ్రీ, దత్తపది డాక్టర్ వై సుభాషిణి, సమస్య డాక్టర్ సి.లత, వర్ణన డాక్టర్ సి. స్వరాజ్యలక్ష్మి, అప్రస్తుత ప్రసంగము డాక్టర్ జయమ్మ, పురాణ పఠనము డాక్టర్ జి.సుహాసిని, ఆశువు డాక్టర్ బి.కృష్ణవేణిలు వ్యవహరించారు.

తిరుచానూరు అమ్మవారి ఆలయంలో..

వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు : జేఈవో

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 8న నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. తిరుచానూరులోని ఆస్థానమండపంలో సోమవారం జేఈవో వరలక్ష్మీ వ్రతం ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి కుంకుమ, గాజులు, ప్రసాదాలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 8 శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఆస్థానమండపం లో వరలక్ష్మీ వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు స్వర్ణరథంపై అమ్మవారు 4మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమివ్వనున్నట్లు చెప్పారు. వరలక్ష్మీ వ్రతంలో భక్తులు(ఇద్దరు) రూ.1000/- చెల్లించి పాల్గొనవచ్చన్నారు. ఈ కారణంగా అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, ఊంజల్‌సేవలను టీటీడీ రద్దు చేసినట్లు తెలిపారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు వీలుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆస్థానమండపంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూ లైన్లు, ఆలయ పరిసరాలలో పెండాల్స్, సూచిక బోర్డులు, ఎల్ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులను సమకూర్చుకోవాలన్నారు. అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పూర్వం శంకరుడు పార్వతీదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్టత, ఆచరించవలసిన విధానాన్ని తెలియచేసినట్లు స్కంద, భవిష్యోత్తర పురాణాల ద్వారా తెలుస్తుంది. కావున సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మీ అవతరించిన దివ్యస్థలం తిరుచానూరు. శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ఆనవాయితీ. శ్రవణ మాసంలో ఈ వ్రతం చేసిన మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబసౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాస చార్యులు, బాబు స్వామి, మణికంఠ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో పి.హరీంద్రనాథ్, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వేంకటేశ్వర్లు, అన్నదానం డిప్యూటీ ఈవో సెల్వం, విజీవో సురేంద్ర, సూపరింటెండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుభాస్కర్ నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న శివరాజ్ కుమార్ దంపతులు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: కన్నడ నటుడు శివరాజ్ కుమార్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో తన సతీమణి గీత శివ రాజ్ కుమార్ తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తొలుత టిటిడి అధికారులు వారికి స్వాగతం పలికి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

కారిడార్ భూ సేకరణ పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : చెన్నై – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పనులకు సంబంధిత ప్రదేశాలలో భూ సేకరణ, రోడ్ల పనులను పూర్తి చేసి అందుబాటులోకి వచ్చే విధంగా ఆలస్యం వహించకుండా త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బందిని, అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, నిక్ సిఈఓ జి.నాగభూషణం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 45 వినతులు

కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 45 వినతులు వచ్చాయని కమిషనర్ మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో దయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 21 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కోరారు. నగరపాలక సంస్థ రోడ్లలో వాహనాల పార్కింగ్ అరికట్టాలని, గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద వ్యర్థాలు తొలగించాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు కోరారు. సమస్యలను దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించేందుకు సి.పి.ఎం. నాయకులు కమిషనర్ ను అభినందించారు. భవానీ నగర్ లోని మురుగడు సందు ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారు పరిశీలించాలని, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్ద గుంత పూడ్చాలని, చెట్ల కొమ్మలు నరికిన వెంటనే తొలగించాలని, భూగర్భ డ్రైనేజీ కాలువలు ఓవర్ ఫ్లో అరికట్టాలని, మసీదు వీధిలోని చెత్త కుప్పలు తొలగించాలని, లీలా మహల్ నుండి కరకంబాడి మార్గంలో వీధి దీపాలు వెలిగించాలని, గంగమ్మ గుడి మార్గంలో కాలువలు ఏర్పాటు చేయాలని, గిరిపురం.నందు వేసిన బోర్ కు మోటార్ బిగించాలని, బైరాగిపట్టెడ లో సెట్ బ్యాక్ లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, వెంకట రెడ్డి కాలనిలో పగిలిన పైప్ లిన మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

అమెరికాలో కూచిపూడి నాట్య ప్రదర్శన అరంగేట్రం చేసిన తిరుపతి బాలిక కుమారి సంజన లెక్కల

విశాలాంధ్ర - చంద్రగిరి: అమెరికా కాలమానం ప్రకారం ఈ నెల జులై 26 వ తేదీ శనివారం న్యూజెర్సీలో కుమారి లెక్కల సంజన కూచిపూడి నాట్య ప్రదర్శన ఆరంగేట్రం చేసింది. అమెరికాలోని సిద్ధేంద్ర కూచిపూడి ఆర్ట్ అకాడమీ వారి సౌజ న్యంతో ఈ ప్రదర్శన జరిగింది. 15 సంవత్సరాల కుమారి సంజన లెక్కల జన్మస్థలం తిరుపతి. తండ్రి లెక్కల కృష్ణ కిషోర్, తల్లి లెక్కల సుమన వీరు 2005 వ సంవత్స రంలోనే అమెరికాకి వెళ్లి స్థిరపడ్డారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మీద ఉన్న గౌరవంతో న్యూ జెర్సీ లోని స్వాతి అట్లూరి అనే నాట్య గురువు వద్ద సంజనకు శిక్షణ ఇప్పించారు. సంజన చేసిన కూచిపూడి నాట్య ప్రదర్శన అరంగేట్రం 8 ఎపిసోడ్లుగా దాదాపు 4 గంటల పాటు సాగింది. కుమారి సంజన నాట్య ప్రదర్శనకు ప్రేక్షకులు అందరు అభినందనలతో ఆమెను ఆశీర్వదించారు. ఇది తెలుగు జాతికి గర్వకారణం.

టిటిడి పాఠశాలల్లో సద్గమయ శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి కల్చరల్ : తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సద్గమయ శిక్షణ కార్యక్రమం తిరుపతి, తిరుమలలోని టిటిడికి చెందిన 7 పాఠశాలల్లో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో 1. తిరుపతిలోని ఎస్.జి.ఎస్. హైస్కూల్, 2. ఎస్వీ ఓరియంటల్ హైస్కూల్, 3. ఎస్వీ హైస్కూల్, 4. ఎస్.కె.ఆర్.ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, 5. ఎస్వీ బాలికల పాఠశాల, 6. తాటితోపులోని ఎస్.కె.ఎస్. హైస్కూల్, 7. తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ లలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఎంపిక చేయబడ్డ అధ్యాపకులచే శిక్షణ ఇస్తున్నారు. సద్గమయ కార్యక్రమంలో విద్యార్థులకు భక్తి భావం, భగవద్గీత పరిచయం, మానవీయ కోణం, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, క్విజ్, సింహావలోకనం, విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, వాస్తవ ప్రపంచాన్ని అధ్యయనం చేయడం, వ్యక్తిగత పురోగతి, సమాజంలో భాగస్వామ్యం, నైపుణ్యాలు, మన సంస్కృతి – సాంప్రదాయాలు తదితర అంశాలపై విశ్లేషనాత్మకంగా శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 31వ తేదీ చివరి రోజు శిక్షణ అనంతరం విద్యార్థులకు సంబంధిత అంశాలపై పుస్తక ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుపతి ఎస్.జి.ఎస్. హైస్కూల్ లో జరిగిన కార్యక్రమంలో డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, డిఈవో వెంకట సునీల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, ఏర్పేడు, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.
వివరాలకు: 9490952134